


## కోట్ల విలువైన దేవాలయ భూములు ఆక్రమణ


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 13 ఏప్రిల్, 2024 | పేజీలు : 04


# నీటి విడుదలపై ఖానాపూర్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/కడెం:** సదర్ మాట్ ఆయకట్టు సరస్వతి కెనాల్ కింద వేసుకున్న పంటలకి నీరు అందక రైతులు పడుతున్న సమస్యలు తెలుసుకొని నీటిని విడుదల చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన ఖానాపూర్ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ కి కడెం మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.కడెం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు,బీజేపీ నాయకులు వారి రాజకీయ లబ్ది కోసం ఉపాధి హామీల కూలీలని తీస్కొని ధర్నాలు చేపట్టడం సరైంది కాదని నీటి విడుదల విషయం తెలుసుకొని ముందుగానే ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ,డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు చొరవ తీసుకోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జలకి ఇక్కడ రైతులు పడుతున్న సమస్యలని వివరించి ఆయకట్టు రైతులకి నీటిని వదలడం జరిగింది అని అన్నారు.బిఆర్ఎస్ అధికారం లో ఉన్నప్పుడు ప్రాజెక్టుల పై వివక్ష చూపింది అని కాంగ్రెస్ పార్టీ రైతున్నలకి అండగా ఉంటుందని ఇతర పార్టీ నాయకుల మాటలు నమ్మొద్దు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం జీర్ణించుకోలేకనే ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. విడుదల చేసిన నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్మల్ శాసనభ్యులు మహేశ్వర్ రెడ్డి అనుచరులు నీటి విడుదలపై గొప్పలు చెప్పుకోవడం దిగజారుడు తననానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమ తదితరులు పాల్గొన్నారు



## భూగర్భ జలాల సంరక్షణ కోసం
## ఇసుక టెండర్లు రద్దు చేయండి




## న్యాయవాదులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




## కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి





# తేనెటీగల దాడిలో గాయాలైన ఉపాధి కూలీలకు పరామర్శ

**ప్రజాపక్షం/అదిలాబాద్ టౌన్:** తేనెటీగల దాడి ఉపాధి కూలీలను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోరడం జరిగింది.నిన్న ఉదయం 8గంటలకు బేల మండలము బండిదౌనుగుడా గ్రామపంచాయతీ రేణిగుడా కు చెందిన ఉపాధిహామీ కూలీలకు 60 మంది కూలీలు అక్కడ పనిచేస్తున్నప్పుడు తేనెటీగలు వీళ్ళపై దాడి చేసాయి. విపరీతంగా కుట్టిన చోట నొప్పి కాబట్టి వెంటనే అంబులెన్స్ లో రిమ్స్ కు వచ్చి చికిత్స అందిస్తున్నారు.కానీ కూలీలకు చాలా విపరీతంగా తేనెటీగలు కుట్టడంతో వాళ్ల ఆరోగ్యం క్షీణించింది కాబట్టి పని చేసే పరిస్థితుల్లో లేరు వాళ్లకకు రెక్క ఆడితేనే డొక్కా ఆడుతుంది.ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ద్వామా పిడి స్పందించి వాళ్లకు నెల వరకు ఇంటిదగ్గర ఉంచి వాళ్లకు కూలి కట్టించి ఇవ్వాలని కలెక్టర్,పిడి ని కోరడం జరిగింది.జైనత్ మండల కూలీలందరూ తాంసి మండల కూలీలు భీంపూర్ మండల తలమడుగు మండల కూలీలు,జిల్లా వ్యాప్తంగా ఉన్న కూలీలందరూ వచ్చి కలెక్టరేట్ ముందర ధర్నా చేస్తామని డిమాండ్ చేశారు. అదే విధంగా గత 12 వారాల నుంచి కూలీ డబ్బులు వస్తా లేవు కాబట్టి వాళ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నాయని వెంటనే అధికారులు చొరవ తీసుకొని వాళ్లకు కూలి డబ్బులు ఇవ్వాల్సిందిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అర్ధింగి రమేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిలుకా దేవిదాస్,సిపిఐ సీనియర్ కామ్రేడ్ గణపతి,జాదవ్ ఉల్లాస్ కర్మకార్ లక్ష్మణ్, ధర్మకారు మహేందర్ యాదవ్ రమేష్ ఉన్నారు.




## పోగొట్టుకున్న రెండు సెల్ ఫోన్లు అప్పగింత



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్:** పోగొట్టుకున్న రెండు సెల్ ఫోన్లను రికవరీ చేసి శనివారం రోజున బాధితులకు అప్పగించినట్లు ఈస్గాం ఎస్ఐ రామన్ కుమార్ తెలిపారు. నామనగర్ గ్రామానికి చెందిన సిండే శ్రీను, రాస్పల్లి గ్రామానికి చెందిన గుడిసెల వరుణ్ సెల్ ఫోన్లు పోవడంతో బాధితులు ఈస్గాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితునికి అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నారు. మొబైల్ ఫోన్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఈ సందర్భంగా ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట



**ప్రజాపక్షం /కాగజ్ నగర్ రూరల్ :** కాగజ్ నగర్ మండలంలోని అందవల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ అనిత దంపతులు పాల్గొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ఆదిలాబాద్ శ్రీరామ చంద్ర గోపాల కృష్ణ మఠం మఠాధిపతి శ్రీశ్రీశ్రీ యోగానంద సరస్వతిని శాలువాతో సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. గ్రామ ప్రజల జన సందోహం నడుమ నూతన ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామివారికి టెంకాయలు సమర్పిస్తూ ప్రత్యేకంగా పూజలు చేశారు. గ్రామంలో ధ్వజ స్తంభ ప్రతిష్ట సందర్భంగా వివిధ గ్రామాల నుంచి బంధువులు రావడంతో గ్రామం కిక్కిరిసిపోయింది. వచ్చిన వారందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.
రిలో పట్టణ వ్యాపారులు, నాయకులు ఉన్నారు.

## మందు బాబులకు అడ్డాగా ఓపెన్ జిమ్‌లు

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియా బస్టాండ్ సమీపంలోని వాటర్ ట్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మందు బాబుల జల్సాలకు అడ్డాగా మారింది. ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తూ అనేక మంది స్త్రీ, పురుష భేదం లేకుండా ఓపెన్ జిమ్ లో వ్యాయామం చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కానీ కొంతమంది మందు బాబులు సాయంత్రం కావడమే ఆలస్యం సమూహాలుగా ఏర్పడి మందు బాటిల్లతో ఓపెన్ జిమ్ లో గుమిగూడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి వారి వలన జనావాసాలలో ఉన్నటువంటి ఓపెన్ జిమ్ లోకి మహిళలు రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే వారి పైన పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎస్.టి లూయిస్ ఐటిఐ కళాశాలపై చర్యలకు డిమాండ్



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని ఎస్.టి లూయిస్ కళాశాలపై చర్యలు తీసుకుని గుర్తింపు రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి), జాతీయ విద్యార్థి సమైక్య (జెవిఎస్) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు లేకుండా నిర్వహిస్తున్నారని, ఐటిఐ కళాశాలలో తరగతి గదులు కూడా సరిగ్గా లేవని, రేకుల షెడ్లలోనే పాఠాలు బోధిస్తున్నారని, ఎలాంటి వసతులు లేకుండానే కళాశాలను నడిపిస్తున్నారని, విద్యార్థులకు మాయమాటలు చెప్పి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత ఐటిఐ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సంబంధిత ఐటిఐ కళాశాల పై చర్యలు తీసుకోని, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

**ప్రజాపక్షం/నస్పూర్ :** ఈనెల 14వ తేదీన భారతరత్న, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని నస్పూర్ మాల సంఘం సంక్షేమ అధ్యక్షుడు గోసిక మనోజ్ అన్నారు. శుక్రవారం నస్పూర్ లోని సుందరయ్య కాలనీలో మాల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిసిసి కార్నర్ వద్ద జెండా ఆవిష్కరణ ఉంటుందని, మధ్యాహ్నం పెట్రోల్ బంక్ ఎదురుగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుండి సుందరయ్య కాలనీలోని మాల సంక్షేమ సంఘం కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో సింగరేణి కార్మికులు, కార్మికేతరులు, వ్యాపారులు, యువతీ యువకులు, అంబేద్కర్ వాదులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు జవాజీ నందయ్య, సురిమిల్ల కిరణ్, ఓలెపు రవి, ప్రధాన కార్యదర్శి ధోనిపెల్లి శరన్, ఆర్గనైజర్స్ శ్రీనివాస్, సతీష్, ప్రచార కార్యదర్శి నవీన్, సభ్యులు లింగయ్య, కిరణ్, శ్రావణ్, సురేందర్, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి:** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామ బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు సాంబా గౌడ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విశ్వప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో లావుడి రమేష్, మండల అధ్యక్షుడు ప్రకాష్ రావు, పల్లాస్, దుర్గం రవీందర్, గోలెం గట్టయ్య, సాయి, సోగాల వమాన్, ఉన్నారు.

## డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో చేరికలు

**ప్రజాపక్షం/సోన్:** నిర్మల్ నియోజకవర్గంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి.సోన్ మండలం సంగంపేట్ గ్రామ సర్పంచ్ మారి విలాస్,వార్డ సభ్యులు గజ్జల బోజన్న,జొర్రిగ లింగయ్య, లక్ష్మణ్,ముత్యం,100 మంది శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాబోవు రోజుల్లో నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమని,బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసారు.ఎంపీ అభ్యర్థి విజయానికి అందరూ కృషి చేయాలని అన్నారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సోన్ మండల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజనర్సింహరెడ్డి,గంజల్ మోహినొద్దీన్,సోన్ మాజీ సర్పంచ్ సముందర్పల్లి సాయన్న,అంబేకర్ ప్రసాద్,రాజేశ్వర్,కిషన్‌రెడ్డి,అజార్ పాల్గొన్నారు.



## గోటితో వొలిచే కోటి అక్షింతలు తయారు



**ప్రజాపక్షం/చొప్పదండి:** కోటి తలంబ్రాలు అక్షింతలు మహాయజ్ఞంలో భాగంగా ఈ నెల 17న శ్రీరామ నవమి రోజు భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణం కొరకు ఉపయోగించే తలంబ్రాలు అక్షింతలు సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యురాలు దండె లావణ్య ఆద్వర్యంలో జరిగిన వడ్లను గోటితో వొలిచి తలంబ్రాల అక్షింతలు తయారు చేశారు. ఇట్టి తలంబ్రాల అక్షింతలు పూర్తి చేసి శుక్రవారం అంతర్జాతీయ శ్రీకృష్ణ సమితి ఉపాధ్యక్షుడు నలుమాచు చంద్రశేఖర్, రాణి, నియోజకవర్గ ఇంచార్జి దూస రాములకు సాయి మహిళా సేవా సమితి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్యవారికి అందజేశారు. ఈ సంధర్భంగా సేవా సమితి బృందాన్ని ఆలయ చైర్మన్ హన్మంతరెడ్డి,జమున పాల్గొన్నారు.

## పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ఆదివారం కరీంనగర్‌లో జరిగే పటేల్ యూత్ గర్జన సభ విజయవంతం చేయాలని మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు గుమ్ముల అశోక్ ఒక ప్రకటనలో కోరారు.పటేల్ యూత్ గర్జన సభలో పలు అంశాలపై చర్చ అనంతరం పటేల్ గెజిట్ కోసం గ్రామస్థాయి నుండి మండల,డివిజన్,జిల్లా,ప్రెస్ అప్ గవర్నమెంట్ వరకు గెజిట్ కోసం కావలసిన,పత్రాలు,వాటి పూర్తి వివరాలు కులం కుశంగా చర్చ ఉంటుందన్నారు.ఇక నుండి ప్రతి మున్నూరు కాపు కులస్తులకు పటేల్ పేరు తప్పనిసరిగా గెజిట్ తీసుకొస్తామని,అలాగే వివిధ గ్రామాల నుండి హైదరాబాద్ వరకు వెళ్లి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు వేరువేరుగా వెయ్యి మందితో కూడిన బాలికల హాస్టల్ వసతి గృహం ఏర్పాటు కు తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.కావున జిల్లాలోని మున్నూరు కాపు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.



## బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరికలు



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని ఎంఎల్‌ఏ డా. పాల్వాయి హరీష్ బాబు నివాసంలో శుక్రవారం చేడ్వాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి చౌదరి సత్తయ్య, చింతపుడి సత్తయ్యలు బిఆర్ఎస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. వీరికి ఎంఎల్‌ఏ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జంగం శంకర్, పోషన్న, బావాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యులకు తక్షణమే శిక్షణను అందించాలి

ప్రజాపక్షం/బైంసా: ప్రభుత్వం సూచించిన నిబంధనలు ప్రకారమే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి,పిఎంపి వైద్యులు ప్రథమ చికిత్సలు కొనసాగించాలని బైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ తెలిపారు.శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంపీల సమావేశంలో ఆయన మాట్లాడారు,గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల ఆరోగ్య రక్షణకై ఆర్ఎంపీలు,పీఎంపీలు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీల సంక్షేమం కోసం తక్షణమే శిక్షణ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ఎంపీల శిక్షణ ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కోరారు,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు వైద్య ఆరోగ్యశాఖ సూచనలను నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా ఆర్ఎంపి వైద్యులు ఆరోగ్య రక్షణకై ఎంతో శ్రమ పడుతున్నారని అన్నారు.ఆర్ఎంపి,పిఎంపీలు అర్హత లేకున్నా తెలిసి తెలియని వైద్య చికిత్సలు అందించినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.కేవలం ప్రథమ చికిత్సలను మాత్రమే నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు.నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్ముల సాగర్,మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య పరిరక్షణ చేస్తున్నారు.



## తల్లిదండ్రుల పాద పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజాపక్షం/బైంసా: పట్టణంలోని వేదం తపోవన్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించటువంటి వకృతి వనంలో తల్లిదండ్రుల పాద పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ అమ్మతనంలోని కమ్మదనానికి ఎంత ఇచ్చినా రుణం తీర్చుకునే పరిస్థితి ఉండదు.కానీ తల్లుల పాదపూజతో వారి సేవలో తరించు వారిని గౌరవించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానించిన తన గ్రామస్తులు



ప్రజాపక్షం/నేరడిగొండ: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో తర్లం గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సన్మానించడం జరిగింది.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వస్తున్న సందర్భంగా తర్లం గ్రామానికి రావాలని ఆహ్వానించడం జరిగింది వారి ఆహ్వానానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ కార్యక్రమంలో జుల సంతోష్ తర్లం గ్రామస్తులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను కలిసిన నాయకులు..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మెన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ చైర్మన్‌గా ఎన్నికై మొదటి సారి తన స్వగ్రామం గంబీరావుపేటకు వచ్చిన సందర్భంగా ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో కలిశారు.శుక్రవారం మర్యాద పూర్వకంగా వెళ్ళి పుష్పగుచ్చం అందించి గౌరవప్రదంగా సన్మానం చేశారు.జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్‌షేక్ సాహెల్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి,ముష్కం దత్తాద్రిగౌడ్,పందిర్ల శ్రీనివాస్ గౌడ్,రేవంత్‌రెడ్డి టీం గూడ విజయ్‌రెడ్డి,బండారి బాల్‌రెడ్డి,తదితరులున్నారు.

## బిరుదు లేదు... నవాబ్ బాయ్ ఆవేదన



ప్రజాపక్షం/సుల్తానాబాద్: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లన్న ఆత్మీయ స్నేహితుడు నవాబ్ బాయ్ కళ్ళల్లో నీళ్ల తిరిగాయి.ఈసారి తన స్నేహితుడు రాజమల్లన్న లేకుండా రంజాన్ పండుగ జరుగుతోందన్న అతని ఆవేదన కళ్ళల్లో కనబడింది. అన్న కుమారుడు బిరుదు కృష్ణను సత్కరిస్తూ అన్న తో తన గత స్మృతులను నెమరు వేసుకున్నాడు. నవాబ్ బాయ్ ఇంట్లో జరిగిన రంజాన్ వేడుకలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు గాజుల రాజమల్లు, వినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, కుమార్ కిషోర్ తో పాటు పలువురు ఉన్నారు. అలాగే సుల్తానాబాద్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లోనూ రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.. వాకర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శు లు బైరగోని రవీందర్, మంద శ్రీనివాస్ గౌడ్, ముస్లిం సోదరులు , వాకర్స్ పాల్గొన్నారు.

## సదయ్య గౌడ్‌కి జాతీయ ఉగాది నంది పురస్కారం



ప్రజాపక్షం/ సుల్తానాబాద్ : ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుండి చేస్తున్న సేవాకార్యక్రమాలకు గాను, కరోన విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి శుక్రవారం హైదరాబాద్ తిలక్ రోడ్డు లోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామదిరం, తెలంగాణ సారస్వత పరిషత్ భవనం లో శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని కళానిలయం కల్చరల్ , సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు ఏ పుష్పలత,కార్యదర్శి ఏ సురేందర్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ కు చెందిన ఏగోలపు సదయ్య గౌడు కు జాతీయ ఉగాది నంది పురస్కారం, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుంకు సత్యనారాయణ మాజీ డిసిపి, డాక్టర్ వంశీ రామరాజు అధ్యక్షులు వంశీ ఆర్ట్స్,డాక్టర్ బద్రీనాథ్ సినిమా నిర్మాత, శివ నరసింహన్ తంత్రీ కేరళ ఆస్ట్రాలజర్,అనీల్ రాథోడ్ మోడల్, యాక్టర్,బిగ్ బాస్ ఫేమ్ ల చేతుల మీదుగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ కి జాతీయ ఉగాది నంది పురస్కారం, ప్రశంస పత్రం ఇచ్చి షలువతో ఘనంగా సన్మానించారు.

## ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/రామగిరి: పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో వేసవికాలంలో బ్యాంకు మరియు హాస్పిటల్ కి వచ్చే ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం మరియు అంబలి, మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని శుక్రవారం కమాన్ పూర్ లో SBH బ్యాంకు మేనేజర్ బి. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ యొక్క చలివేంద్రానికి ఫ్రిడ్జ్ ను తాటికొండ సుదర్శనం జ్ఞాపకార్థం వారి కుటుంభసభ్యులు అందజేశారు. ప్రతి నిత్యం చలివేంద్రం లో మధ్యాహ్నం అంబలి పంపిణీ చేస్తారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంగపెల్లి సతీష్, ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్, మేదగొని విజయ్, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్, ఛత్రపతి యువసేన నాయకులు మల్యాల శేఖర్, నరేష్, జంగపెల్లి రవి, గోపు పార్వతాలు, శ్రీనివాస్, సంతోష్,ఇంకా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణంలోని కాగజ్ నగర్ టౌన్ సబ్ స్టేషన్‌లో నెలవారి మరమ్మత్తుల కారణంగా శనివారం రోజున ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కాగజ్ నగర్ టౌన్ విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏ.ఇ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## పురుగుల మందు తాగి ఒకరి మృతి



ప్రజాపక్షం/ కౌటాల : మండలంలోని తలోడి గ్రామానికి చెందిన నక్క నందకిషోర్ (38) గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ఎన్. మధుకర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నందకిషోర్ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తూ నిత్యం మద్యం సేవించి ఉండేవాడని, తాగిన మైకంలో గురువారం రాత్రి సమయంలో ఇంట్లో ఎవరికి తెలియకుండా పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు గమనించిన భార్య వరలక్ష్మి వెంటనే అతని చికిత్స నిమిత్తం సిర్పూర్ ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. భార్య వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## బోరు మోటారు మరమ్మత్తులు చేయించిన మున్సిపల్ చైర్మన్



ప్రజాపక్షం/ఖానాపూర్: ఖానాపూర్ పట్టణం శాంతినగర్ కాలనీలో,ముత్యాల పోచమ్మ అమ్మవారి ఆలయంలో చెడిపోయిన మోటారు మరమ్మతులు చేపించి ఆలయం వద్ద నీటి కొరత తీర్చినందుకు,భక్తులు,మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.గత మూడు రోజులుగా ఇక్కడ బోరు చెడిపోవడంతో,వెంటనే స్పందించిన చైర్మన్,వైస్ చైర్మన్లు, బోరును మరమ్మత్తు చేపించి,త్రాగునీటి కొరత తీర్చారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు



ప్రజాపక్షం/లక్ష్మణచందా: ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో శుక్రవారం కనకాపూర్ గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు.వాహనదారులు విధిగా సీట్ బెల్ట్ ఉపయోగించి కార్లను,ఖచ్చితంగా హెల్మెట్ ధరించి టూ వీలర్ వాహనాలను నడపాలని మనపై ఆధారపడి మన యొక్క కుటుంబ సభ్యులు ఉంటారు.కావున రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడపాలని ఆర్టీసీ సిబ్బంది నరసయ్య, డి.గంగన్న తెలిపారు. ప్రతి ఆర్టీసీ బస్సులో జిపిఎస్ సిస్టం అమలులో ఉంది కావున ఆర్టీసీ గమ్యం యాప్ ద్వారా బస్సుకు సంబంధించిన పూర్తి వివరాలను అది బయలుదేరు సమయం చేరుకునే సమయం ప్రతి విషయాలను మనం తెలుసుకోవచ్చు అన్నారు.ఆర్టీసీ ప్రయాణం సురక్షితంగా ఉంటుందని తక్కువ చార్జీలతో మనం మన యొక్క గమ్యాన్ని చేరుకోవచ్చని ఆర్టీసీ అధికారులు అవగాహన కల్పించారు.

## 25వ వార్డు కాంగ్రెస్ మహిళా కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/సిరిసిల్ల : మహిళ కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలు వెలుమల స్వరూప, 25వ వార్డు కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్ ఆధ్వర్యంలో 25వ వార్డు కాంగ్రెస్ మహిళా కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా మామిడాల భావనను, ఉపాధ్యక్షురాలుగా బైరి గోదావరి, కార్యదర్శి మేర్గు నందిని కోశాధికారి సబ్బని లత ప్రచార కార్యదర్శి మార్గం లహరి సహయ కార్యదర్శి ఎలగం సుజాత కార్యవర్గ సభ్యులుగా భారత్ సుశీల గుండ్లపల్లి లక్ష్మి, బండారి విజయ, సబ్బని అనిత, బైరి రమ్య, వడ్డెపల్లి రజిత, దొడ్డాల లత, బత్తుల లాస్య, బోమ్మెన లక్ష్మి లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి,మాజీ కౌన్సిలర్ అడేపు చంద్రకళ, బ్లాక్ అధ్యక్షురాలు పద్మ, టౌన్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ , కోడం సుధా, వార్డు కాంగ్రెస్ నాయకులు వంగరి దత్తు, మేర్గుమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం చేసిన పెండింగ్ బిల్లుల్లో తప్పులను కప్పి పుచ్చుకోవడానికే విమర్శలు




**ప్రజాపక్షం/సిరిసిల్ల:** గత రాష్ట్ర ప్రభుత్వం చేసిన పెండింగ్ బిల్లులను, తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలిసి తెలియని మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి కార్యదర్శి గడ్డం నరసయ్య అన్నారు. బిఆర్ఎస్ నాయకులు పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ముద్దుబిడ్డ బీసీ సంక్షేమ శాఖ మంత్రి అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఏ చేనేత పరిశ్రమకు సంబంధించిన నిధులు బీసీ మంత్రిత్వ శాఖ ద్వారానే జోలి శాఖకు వెళ్తాయనే విషయం తెలువక మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆగయ్య రాజకీయంగా పరిణతి చెందలేదని అన్నారు. నేత పరిశ్రమకు 365 రోజులు పని కల్పించి పరిశ్రమను ఆదుకోవాలనే సంకల్పంతో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. టిఆర్ఎస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ పై విమర్శలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు. చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు. ఆకునూరి బాలరాజు. చేనేత సెల్ అధ్యక్షులు. గోనె ఎల్లప్ప, నాయకులు తాటిపాముల దామోదర్, పిస్కా మధు, నక్క నరసయ్య, గొల్లపల్లి పరశురాములు, ఎల్లె లక్ష్మీనారాయణ. పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..



**ప్రజాపక్షం/ఖానాపూర్:** అంబేద్కర్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల అశోక్ అన్నారు.శుక్రవారం ఆయన ఖానాపూర్‌లో విలేఖరులతో మాట్లాడారు.ఈ మేరకు,ఈ నెల 14న జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను,రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపి,మహనీయునికి సంబరాలు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్,అంబేద్కర్ సంఘం ఖానాపూర్ మండల అధ్యక్షులు మేస సతీస్ ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**ప్రజాపక్షం/వీణవంక:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మడ్డి శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సాయంగా 50 కెజిల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకుడు పోతర వేన సతీష్, మద్దుల ప్రశాంత్, కాసనగొట్టు కర్ణాకర్, కుమార్, కొండాల్ రెడ్డి, అమ్ముల శ్రీనివాస్, రవి తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో తాలు పేరుతో దోపిడీ



**ప్రజాపక్షం/శంకరపట్నం:** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తాలు పేరుతో ధాన్యం కటింగ్ చేసి దోచుకుంటున్నారని , కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులను, తాలు, తరుగు పేరుతో కటింగ్ చేసి రైతును ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆరుగాలం శ్రమించిన రైతన్నలకు ప్రకృతి అండగా నిలవకపోవడంతో పంట దిగుబడి సరిగా రాలేదని, వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే తాలు తేమ పేరుతో నిర్వాహకులు ఇష్టానుసారంగా కటింగ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్ యాదవ్, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు కనకం సాగర్, నాయకులు రాసమల్ల శ్రీనివాస్, బొజ్జ ఆదిత్య తదితరులున్నారు.

## ఫేస్బుక్ మధ్యమంలో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ఫెస్బుక్ మాథ్యమంలో ఆర్య పుత్ర అనే ఐడి ఉపయోగించి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేసినటువంటి వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం రోజు నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.అంబేద్కర్ పైన అనుచితమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వారు ఎవరైనా ఎక్కడ ఉన్నా వదిలిపెట్టిమని,వెంటనే ఈ ఐడి కలిగిన వ్యక్తిని అరెస్టు చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతాము అని హెచ్చరించారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్



**ప్రజాపక్షం/హుజురాబాద్:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ శుక్రవారం రోజున నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు వొడితెల ప్రణవ్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. విజయ్ కుమార్ వెంట పలువురు నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. విజయ్ కుమార్ హాయాంలోనే హుజురాబాద్ పట్టణం అభివృద్ధి చెందిందని ఈ ప్రాంత వాసులు బహిరంగగానే చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినందున విజయ్ కుమార్‌కు కీలక పదవి కట్టబెట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీలోని 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఆమె నివాసంలో కోరుట్ల నియోజకవర్గ సమక్షంలో కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డిలతో పాటు బిఆర్ఎస్ యూత్ పట్టణ ఉపాధ్యక్షులు బలిజ శివప్రసాద్ , ఎంఐఎం పార్టీ మాజీ కౌన్సిలర్ చిట్యాల భూమయ్య, బిఆర్ఎస్ నాయకులు గురుమంతుల సత్తయ్య, ఉయ్యాల శోభన్, కంబ ఆనంద్, బుల్లె పురుషోత్తం మైస రాజేష్ లు పార్టీలో చేరగా జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జువ్వాడి నర్సింగరావు సూచనల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్‌రెడ్డి గెలుపుకోసం తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, గుండోజి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎలిశెట్టి భూమిరెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, టీవి శేఖర్, పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్, కొంతం నవీన్, లక్ష్మ ణ్, మాజీ కౌన్సిర్‌ప్రోగ్రాం బి, దామ కొండయ్య, చిట్యాల సందీప్, వార్డులోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతిని విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/రామగిరి:** మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు 25వ వర్ధంతి సభ మరియు పార్లమెంటు ఎన్నికల సన్నాక సమావేశం మంతిని శివ కిరణ్ గార్డెన్లో శనివారం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మరియు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు హాజరవుతారని కావున అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## రిటైర్మెంట్ వయస్సుపై వస్తున్న వార్తలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** ఉద్యోగుల వయసు 61 లేదా 33 సంవత్సరాల సర్వీసు పూర్తైతే రిటైర్మెంట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా కొన్ని పత్రికలు, టీవి ఛానల్స్‌లో వైరల్ అవుతున్న వార్తపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి తీరుకోవెల శ్యామ్ సుందర్ , అంబటి భువనేశ్వన్ డిమాండ్ చేశారు. ఈ వార్తపై సాధారణ పరిపాలన శాఖ ఆర్థిక శాఖ అధికారులను సంప్రదించగా తమకు తెలియదని అంటున్నారని పార్లమెంట్ ఎన్నికల మోడల్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉన్న సందర్భంలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం మంత్రి వర్గానికి గానీ, ఇటువంటి గాలి వార్తలను ప్రచారంలో పెట్టి ఉద్యోగులను గందరగోళంలోకి నెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఆలోచనతో ఎవరైన చేస్తున్నారేమో అనే సందేహం కలుగుతుందన్నారు. నిజంగానే అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉంటే దానిని టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సర్వీసును 33 సంవత్సరాలకు పరిమితం చేయటం సమాంజసం కాదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశాలపై వివరణ ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేశారు.

## ఆర్జీ-3 లో పర్యటించిన ఎస్టేట్ జీఎం



**ప్రజాపక్షం/రామగిరి:** రామగుండం ఆర్జీ3 డివిజన్ లో కొత్తగూడెం నుండి వచ్చిన ఎస్టేట్ జీఎం బండి వెంకటయ్య శుక్రవారం పర్యటించారు. ఈ డివిజన్ లో భూసేకరణపై అధికారులతో చర్చించారు. రత్నాపూర్,పన్నూరు,బిట్టుపల్లి ప్రాంతంలోని ఆర్&ఆర్ సైట్ పనులను పరిశీలించారు. ఈయన వెంట ఎస్టేట్ ఆఫీసర్ లు కనవేన ఐలయ్య, శ్రీనివాస్,డిప్యూటీ మేనేజర్ కోల.శ్రీనివాస్,జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఎస్. శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని రాఘవపేట గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొని గ్రామానికి చెందిన మాదం గంగాధర్(32) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై కిరణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. మృతుడు గంగాధర్ తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలు కాగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మృతి చెందాడని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ప్లేట్‌లెట్స్ దానం చేసి ఆదర్శంగా నిలిచిన ధీరవనిత సరిత



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తారు రక్తదానం అంటేనే యువత కూడా భయపడే ఈ రోజుల్లో మహిళలు సైతం రక్తదానం చేయగలరు అని నిరూపిస్తూ ఒక మానవతా మూర్తి ధైర్యంగా ముందుకు వచ్చి మొదటి సారి ప్లేట్‌లెట్స్ దానం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆరోగ్య హస్పిటల్‌లో సుద్దపల్లి గ్రామానికి చెందిన అంజయ్య అనే పేషంట్‌కు చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ ప్లేట్‌లెట్స్ అవసరం అని డాక్టర్స్ సూచించారు. ఈ విషయం తెలిసిన పేషంట్ బంధువులు డోనర్స్ కోసం ప్రయత్నాలు చేస్తుండగా ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామానికి చెందిన సాగర్ తన భార్య సరితతో ప్లేట్‌లెట్స్ దానం చేయించి అందరికి ఆదర్శంగా నిలిచారు. శుక్రవారం రోజున అత్యవసర పరిస్థితుల్లో ఓ పాజిటివ్ ప్లేట్‌లెట్స్ దానం చేసి ప్రాణ దాతగా నిలిచిన సరితకు జగిత్యాల జిల్లా రక్తదాతల తరుపున సలాం. మీ స్ఫూర్తితో ప్రతి ఇంటికి ఒక రక్తదాత తయారు కావాలని మహిళల్లో చైతన్యం వచ్చి రక్తదానంలో ముందుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.